

# ఆంజనేయ దండనమ్

'హవిస్'

జాజిపూలు పోసిన వెండిపళ్ళెం తీసుకుని పడకగదిలోకి వొచ్చాడు విజయసారథి.

పక్కలో పాపతో అటు వొత్తిగిలి పడుకునివుంది మాలతి. సారథి వెళ్ళి ఆమె ప్రక్కగ కూర్చుని ఆమెమీద చెయ్యేశాడు. మాలతి ఉలిక్కిపడి యిటు తిరిగింది.

'వొంట్లో బాగుండలేదా మల్లీ?' అన్నాడతను.

'ఎంతసేపైంది మీరు వొచ్చి?' అడిగింది మాలతి.

'ఇప్పుడే!' అన్నాడతను ఆమెవంక పరీక్షగ చూస్తూ.

ఉషోదయంలో మంచుబిందువులతో తడిసిన తామర రేకుల్లావున్నాయామె కళ్ళు. తమ ఆరేళ్ళ దాంపత్య జీవితంలో అతను ఆమెను ఆ రూపంలో చూడడం మొదటిసారో, రెండోసారో!

'ఏమిటి మల్లీ ఎవరన్నా ఏమన్నా అన్నారా?'

మాలతి గభాలున అతనివొళ్ళో తల దాచుకున్నది.

సారథి ఆమెతల నిమురుతూ అన్నాడు 'విశాలాక్షిని చూసిరావడానికి వెళ్ళావనీ వొచ్చినప్పట్నుంచీ అదోలా వున్నావనీ శారదక్కయ్య అన్నది. ఏమిటి సంగతి? ఆవిడతో ఏదన్నా దెబ్బలాడావా?'

'లేద'న్నట్టు తలవూపింది మాలతి,

'మరేమిటో చెప్పు' అన్నాడతను లాలనగా.

మాలతి అతని నడుంచుట్టూ చెయ్యివేసి 'ఆ ఆంజనేయులుగారు - మిమ్మల్ని ఏమేమిటో అన్నాడు' అన్నది.

'ఏమన్నాడు?' అన్నాడు సారథి ఆశ్చర్యం కనబర్చకుండా.

ఆంజనేయులు - అతని పూర్తిపేరు పిలాంజనేయులు - సారథి లెక్చరర్‌గా పనిచేస్తున్న కాలేజీలో ట్యూటర్ ఉద్యోగం చేస్తున్నాడు. సారథి యూనివర్సిటీలో ఎం. కాం.లో చేరినప్పుడు ఫైనల్ ఆనర్స్ చదువుతూండేవాడు.

అప్పట్లో ఆంజనేయులు యూనివర్సిటీలో ఒకరకమైన 'విదూషకుడి'లా వుండేవాడు. అతని అతివాగుడుతనం, ఆడపిల్లల చుట్టూ అతనుచేసే ప్రదక్షిణాలు అందరికీ నవ్వుపుట్టించేవి.

ఒక వయస్సులో ప్రతి యువకుడికీ ఆడపిల్లల్తో స్నేహంచాలా గర్వకారణంగా వుంటుంది. ఆంజనేయులుకి ఆ గర్వం కాస్త మితిమీరి వుండేది. ప్రతి అమ్మాయినీ అతను పలకరించేవాడు. సభ్యతంటూ వొకటి అఘోరించిందిగనుక, పైగా యూనివర్సిటీగనుక ఆడపిల్లలు అతని పలకరింపుకి జవాబు చెప్పేవారు. దానికి చిలవలు పలవలు అల్లి ప్రచారం చేసుకుని తృప్తిపడేవాడతను.

ఈ రకమైన రాంధోళి ఫలితంగా అతనికి సాధ్యమైంది ఒక్కటే - చావుతప్పి కన్ను లొట్టబోయి రికమండెడ్ డిగ్రీతో బయటుపడడం.

సారథి ఎం. కాం. పాసై ఒకానొక ప్రైవేటు కాలీజీలో లెక్చరర్ కొలువు కుదిరిన ఏడాదికి ఆంజనేయులు అదే కాలేజీలో ట్యూటర్‌గా చేరాడు. కాలేజీ కమిటీ మెంబర్లలో ఒకడైన గిరిజారమణారావు ద్వారా అతనికి ఉద్యోగం దొరికింది. కాలేజీకి వొచ్చిన మొదటి రోజునే అతను సారథిని చూసి 'అరె! నువ్వాటోయ్! వెల్! వెల్! నువ్విక్కడ ఉద్యోగం చేస్తున్నావన్నమాట?' అని ఫెళఫెళ నవ్వాడు. పక్కనున్న వ్యక్తికి సారథిని పరిచయంచేసి 'ఇతనిక్కూడా నాకుమల్లేనే బొమ్మల పిచ్చి వుండేది! ఏంవోయ్? ఇంకా గీస్తున్నావా? మానేశావా?' అన్నాడు.

అందులో ఏమాట ఎవరిని ఉద్దేశించి అన్నాడో సారథికి తప్ప ఎవరికీ అర్థంకాలేదు. ఆంజనేయులు వెళ్ళిపోయాక సారథి పక్కనవున్న అతని బావ, అంటే లెక్చరర్ లక్ష్మీనారాయణ 'నీకు అతను బాగా తెలుసా బావా?' అన్నాడు.

'కొద్దిగా పరిచయం' అన్నాడు సారథి.

'ఏకవచనంతో మాట్లాడుతూంటే అడిగాను.'

'అది అతని అలవాటు కాబోలు' అన్నాడు సారథి.

ఆ ఆంజనేయులు భార్య విశాల మాలతి స్నేహితులు. చిన్నతనం బాపట్లలో ఉండగా ఇద్దరి యిళ్ళు పక్క పక్కన ఉండేవి...

'ఏమన్నాడు మళ్ళీ?' అన్నాడు సారథి తిరిగి.

'జయలక్ష్మికి మీకు రంకుకట్టాడు. చాలా?' అన్నదామె కోపంగా, బాధగా.

సారథి తృళ్ళిపడ్డాడు. మాలతి ఆంజనేయులు అన్న మాటలు పూసగుచ్చినట్టు ఏకరువు పెట్టింది. మాలతిని చూడంగానే అతను నవ్వు ముఖంతో లోపలికి ఆహ్వానించాడు. మరల ప్రశ్నలూ, వగైరా అయిన తర్వాత సారథి ప్రసక్తి వచ్చింది.

'పాపం! వార్షికోత్సవం తాలూకు నాటకం కోసం నానా అవస్థా పడిపోతున్నాడు! ఆ తగ్గలాటం నాకుతగిలిద్దామని చూశాడు మా ప్రిన్సిపాల్. వీల్లేదని నిర్మొహమాటంగా చెప్పాను. సారథి మొహమాటపడి వొప్పుతున్నాడు. అన్నట్టు మొన్న రాత్రి ఆ జయలక్ష్మి, అతను రిక్షాలో పోతూంటే చూశాను' అన్నాడు. ఒక్క క్షణం ఆగి భార్యవంక చూసి "జయలక్ష్మి అంటే తెలునుగా విశాలా? ఆ మొగుణ్ణొదిలేసిన అమ్మాయి. ఆ అమ్మాయికీ ఇతనికీ చాలా జోస్తీలే. ఇద్దరూ కలిసి సినిమాలకు కూడా పోతుంటారు?" అని నవ్వాడు.

మాలతి స్నేహితురాలివంక చూసింది. ఆమె ముఖంలో తనమీద జాలి కనిపించడంతో మాలతి ప్రాణం చచ్చిపోయి తల వొంచుకుంది...

అంతా చెప్పి బావురుమన్నది మాలతి. "జయలక్ష్మి ఎట్లాంటిదో మీరూ, నేనూ ఎరుగుదుం. అతనికేం తెలుస్తుంది? మిమ్మల్ని ఆయన అంత మాట అనేసరికి తల పగలకొట్టుకు చచ్చిపోవాలనిపించింది' అన్నది.

సారథి ఆమె వీపుమీద తట్టాడు. అప్రయత్నంగా అతని పిడికిలి బిగుసుకుంది. "ఈ ఆంజనేయులుగాడిని త్రాహి త్రాహి అనిపించకపోతే..." అతనికి రక్తం ఉడికిపోయినట్లయింది.

* * *

"సినిమా స్టార్లతో స్నేహం ఉందడమంత న్యూసెన్స్ మరోటి లేదనుకోండి. ప్రతి అడ్డమైనవాడూ వేషా లిప్పించండంటూ ప్రాణాలు తీసేస్తారు. మొన్న శత దినోత్సవానికి ఎన్టీ రామారావు వొచ్చాడు చూశారూ? ఆ రోజున అతను మా ఇంటికొచ్చి లాక్కుపోయాడు ఉత్సవానికి. ఇంకేముంది? మర్నాడు ఇంటిముందు వందలాది కుర్రకారు తయారు! ఛఛ! ఈ సినిమా వేలంవెర్రి జనంలో విపరీతమైపోయింది సుమండీ!"

సారథి స్టాఫ్ రూమ్‌లోకి అడుగుపెట్టే




...రికి అంజనేయులు ఉపన్యాసం వి పిం చింది. సారధి నిర్లిప్తంగా కోటు ప్ప హాంగర్‌కి తగిలించి కుర్చీలో ల బడ్డాడు.

అంజనేయులు అతనివంక రిగి "మొన్న నువ్వొచ్చినప్పుడు గోడకి తగి లించివున్న..." అంటూ ఏదో అన బోయాడు.

సారధి మధ్యలోనే అడ్డొచ్చి "అ మి టండీ? నేను మీ ఇంటి ప్పు డొచ్చాను?" అన్నాడు.

అంజనేయులు గతుక్కుమని రు క్షణమే తమాయించుకుని "అదేమిట య్ పోయిన ఆదివారం రాలా?" అనా డు.

లేదులెండి! బహుశా మరెవరో స్తే నేనే అనుకుని ఉంటారు" అన్నా డు సారధి చిరునవ్వుతో.

పక్కనున్న స్టాఫ్ మెంబర్లు ము లు చాటేసుకు నవ్వుకున్నారు.

అంజనేయులు చటుక్కున బల్ల ది కళ్ళజోడు పెట్టుకుని అందరివంక సి వికవిక నవ్వాడు. సారధి భుజ ట్టి "బలే జోక్స్ వేస్తావోయ్" అన్నాడ

రెండు నిముషాలు అంజనే లు మౌనంగా కూచున్నాడు. ఆ త త లేచి "అలా వెళ్ళొస్తాను బ స్. సాయంత్రందాకా క్లాసులేదు. రు కొడుతుంది. లైబ్రరీకెళ్ళి ఏదన్నా పు కం తెచ్చుకుంటాను" అని ఒక ప్రకటవ సి వెళ్ళిపోయా డతను.

అతను నిష్క్రమిస్తుండగానే ంటు మోగడంతో క్లాసులున్న లెక్క ర్లు కూడా లేచి వెళ్ళిపోయారు. స రధి లక్ష్మీనారాయణ మిగిలారు.

"చచ్చిపోతున్నామయ్యా బా ా! నేనూ వాగుడుకాయల్ని చూశాను ని, ఇంతగా బొల్లునేర్చేవాడ్ని డ లేదు" అన్నాడా లక్ష్మీనారాయణ.

సారధి నవ్వాడు.

"అదుగో! ఆ నవ్వు చూస్తేనే ళ్లు మండిపోయేది" అన్నాడతను చిరాగ

"ఏం చెయ్యమంటావు బావా?"

లక్ష్మీనారాయణ తన కుర్చీని అ నికి దగ్గిరగా లాక్కుని కూచుని "ఏదో కటి చెయ్యాలి బావా! రోజు రోజుకు డి ధోరణి శృతిమించి రాగాన పడుతు ది. వెంకటరత్నంగారితో పితూరీలు చెప్పడం దగ్గిర్నించి, స్టూడెంట్సుతో స్కాండల్సు మాట్లాడందాకా, వీడు చేసే వెధవ పను లకి మితిలేకుండా పోతూంది." అన్నాడు.

సారధి ఏమీ మాట్లాడలేదు.


"నోరు మెదప వేమిటోయ్ మహాను భావా?... మాకు వీడి పీడ వొదల్చ లేవా?" అన్నాడతను తిరిగి.

"నేనేం విష్ణుమూర్తినా?"

"కాదనుకో! కాని ఉపాయం లో చించలేవా?"

సారధి ఏదో అనబోయి "అత నొస్తు న్నాడు. తర్వాత మాట్లాడుకుందాం" అన్నాడు.

ఆంజనేయులు సుడిగాలిలా దూసుకు



హావిస్

వొచ్చాడు. చేతిలో పుస్తకం విసిరి బల్ల మీద కొట్టాడు. 'నాన్సెన్స్, న్యూసెన్స్' లాంటి పదాలు కొన్ని ధారాళంగా వాడి లేశాడు ఆ తర్వాత సారధివంక తిరిగి సీరియస్‌గా "ఏం నాయనా? నేను సుఖంగా వుండడం యిష్టంలేదల్లే వుందే?" అన్నాడు.

"నేనేం చేశానండీ?" అన్నాడు సారధి సాదాగా.

అంజనేయులు లక్ష్మీనారాయణవంక తిరిగి "ఈ పెద్దమనిషి ఏం చేశాడో చూశారా గురువుగారూ! ఆ దిక్కుమాలిన నాటకం డైరెక్షన్ కాస్తా నా నెత్తి మీద పడేశాడు" అన్నాడు.

"అంటే?" అన్నాడు లక్ష్మీనారాయణ అర్ధంగాక.

"ఫైనార్ట్స ప్రెసిడెంటు గిరికి రాజీనామా యిచ్చాట్ట. అది చాలక నాటకం వ్యవహారం అంజనేయులుగారు చూస్తారు సిఫార్సు చేశాట్ట. వార్షికోత్సవం వారం రోజులుకూడా లేదు. ఈ టైములో ఆ దిక్కుమాలిన కోతిమూకని ఎలా తయారుచేసేట్టని. అక్కడికీ కాదని చెప్పిచూశాను వెంకటరత్నం వింటేనా!" అన్నాడు అంజనేయులు.

లక్ష్మీనారాయణ సారధివంక కోపంగా చూసి 'బావుందయ్యా భగవాన్లూ' అన్నాడు.

'బాగా చెప్పారు. అన్నీ యిలాంటి కుర్రతనం పనులే చేస్తాడు...సరే కానీ! తప్పేదేముంది?'అన్నాడు అంజనేయులు.

స్టాఫ్ రూంనుంచి బయటకొచ్చాక లక్ష్మీనారాయణ సారధిమీద విసుక్కున్నాడు "ఎందుకిలాంటి పని చేశావు? ఈ ఏడాదీ వార్షికోత్సవం చాలా గ్రాండ్‌గా చేయాలని వెంకటరత్నంగారు ఉబలాటపడుతూంటే, అసలైన పనికాస్తా ఈ కోతికి అప్పగిస్తావా? నీకు మతేమన్నా పోయిందా సారధీ?" అన్నా డతను.

"ఏం చెయ్యను బావా? రోజూ రాత్రి పది, పదకొండు అవుతోంది. ఇంట్లో మాలతి ఒక్కర్తీ..."

లక్ష్మీనారాయణ అడ్డొచ్చి "శారదాంబ ఏమైంది?" అన్నాడు.

"ఉందనుకో! అయినా..." ననిగాడు సారధి.

"నోనో! నీ వ్యవహారం బొత్తిగా నచ్చలేదు బావా!...అయినా ఎంతయినా యూనివర్శిటీ స్నేహితులుగదూ? ఆ అభిమానం ఎక్కడికి పోతూంది?"

సారధి పకపక నవ్వాడు.

ఆ తర్వాత నాలుగైదు రోజులు గడిచిపోయాయి. శనివారం రాత్రి జరగనున్న వార్షికోత్సవంలో ఫైనార్ట్స సంఘం చెయ్యబోతున్న బ్రహ్మాండమైన ఏర్పాట్లు గురించి, తయారౌతున్న నాటకాన్ని గురించి, దానికోసం 'యిష్టంలేకపోయినా తాను తగలెయ్యవలసి వస్తున్న విలువైన కాలాన్ని 'గురించి అంజనేయులు రోజూ

స్టాఫ్‌రూంలో ఉపన్యాసాలు దంచడం సాగించాడు. అసలే కోతి, కల్లు తాగింది, నవ్వుతూ వుంది, తోక తెగింది అన్న చందాన అంజనేయులు పేట్రేగిపో తూంటే స్టాఫ్‌లోని బృందం ఏమీ అన లేక, భరించలేక లక్ష్మినారాయణ నాయ కత్వాన సారథిని చిన్నవన్నెలుగా తిట్లకి లంకించుకున్నారు.

అన్నీ విని చిరునవ్వు నవ్వడం మినహా సారథి ఏమీ చెయ్యలేదు. చివరి కొక రోజు సాయంత్రం క్లాసులు అయిపోయిన తర్వాత ఇంటికిపోదామని స్టాఫ్‌రూ కు వొచ్చిన సారథికి దిగాలుగా కూచుని వున్న అంజనేయులు, ఏదో చదువు కుంటున్న లక్ష్మినారాయణ కనిపించారు.

'ఇంటికి వెడదామా ?' అన్నాడు సారథి బావవంక చూసి.

లక్ష్మినారాయణ తలెత్తి 'వెడదాం గాని, ఎవరో కామేశ్వరిగారి డాన్స్ ప్రోగ్రాం పెట్టిస్తున్నావుట. ఎవరు బావా ఆవిడ ?' అన్నాడు.

సారథి నవ్వుతూ యూనివర్శిటీలో నాకు సీనియర్. చాలా అందమైన అమ్మాయి. అక్కడక్కడ డాన్స్ ప్రోగ్రాంలు యిచ్చింది' అన్నాడు.

'మన వార్షికోత్సవాలకి ఆవిడకి ఏమిటి సంబంధం ?'

'ఏమీ సంబంధం లేదనుకో! ఇందాక ప్రిన్సిపాల్ గారు ఏదన్నా డాన్స్ కూడా వుంటే బావుంటుందన్నారు. నాకు తోచిన పేరు చెప్పాను. ఆయన సరేనన్నాడు.'

'ఆవిడ ఈ వూళ్ళోనే వుందా ?'

'లేదు. వైజాగ్‌లోనే వుంది. రమ్మని టెలిగ్రాం యిచ్చాను. మంత్రి పుంగవులు వొస్తున్న సభకదా ? ఆమాత్రం కళ లేకపోతే ఏంబావుంటుంది ?'

అంజనేయులు చటుక్కున లేచి 'ఎక్స్‌క్యూజ్' అంటూ బయటికి వెళ్ళి పోయాడు.

లక్ష్మినారాయణ అతనివంక చూస్తూ 'ఏమిటివాడి గొడవ ఇవాళ దిగాలా మొహం పెట్టాడు ?' అన్నాడు.

'అతక్కపోయిందా ?'

'అబ్బాం! ఆయనగారి జోరు వినో ర్రు!' అని ఇందాక ఆ నాటకంలో కుర్రాళ్ళు కనిపించారు. నువ్వు చెప్పిన సజెస్‌మెంట్సన్నీ మనవాడు తారుమారు చేశాట్ట. నువ్వు మరోరకంగా చెప్పా వంటే వినుకున్నాట్ట... ... రేపుమనవాడి నాటకం వెయ్యికళ్ళతో చూడాల్సిందే' అన్నాడు లక్ష్మినారాయణ.

'అతనిదివరకు నాటకాలు వేయిం చాడు బావా !' అన్నాడు సారథి.

'దాల్లేవద' అన్నాడు లక్ష్మినారా యణ.

మరునాడు లక్ష్మినారాయణ కాలేజీకి వెళ్ళేసరికి ప్రిన్సిపాల్‌గారి దగ్గరనుంచి కబురొచ్చింది. లక్ష్మి నారాయణను చూడం గానే ఆయన ధుమధుమ లాడుతూన్న ముఖంతో "ఏమండీ! ఈ అంజ నేయులు గారి యిల్లు మీ యింటి ప్రక్కన కాబోలు. ఏదో సుస్తీచేసిందట పాపం? ఏమిటి ?' అన్నాడు.

వెంకటరత్నంగారి ప్రశ్న లక్ష్మినారా యణకు అంతుపట్టలేదు.

'కాలేజీకిరాగానే ఉత్తరం చూశాను. సుస్తీగా వుందట. రాత్రి ప్రోగ్రాం యింకెవవన్నా చూసుకోవాలట. ఏమి టంట యిదంతా ?' అన్నాడాయన.

లక్ష్మినారాయణకి కొంచెం చిరాకేసి "ఏం చేయమంటారు ?' అన్నాడు.

వెంకటరత్నంగారు చేతిలో కాయితం విసిరికొట్టి "మీరేం చేస్తారండీ? ఎవరూ ఏమీ చేయరు. అవతల మంత్రిగారు ఊరికొచ్చి కూచున్నాడు. మనంచూస్తే ఏం చేయాలిఅంటూ దిక్కులు చూస్తు న్నాం. అయినా ఆ సారథికి యిప్పుడే రావాలండీ ఈపాడుబుది- రిజైన్ చేయా లనీ పైగా వున్నదిచాలక ఆవిడెవర్నో ఖర్చు నుంచి దిగుమతిచేస్తున్నాడు." అన్నాడు.

పోనీ, సారథిని పిల్చుకురమ్మం టారా ?' అన్నాడు లక్ష్మినారాయణ.

సరే! సరె! అదీ అయింది. ఆయన గారికి ఒంట్లో బావుండలేదుట. రాడుట' అన్నాడాయన మరింత విసుగ్గా.

'నన్ను వెళ్ళి అడగమంటే అడుగు తాను.'

'వొప్పుకుంటాడంటారా ?' అన్నాడు వెంకటరత్నంగారు ఆశగా.

'ప్రయత్నిద్దాం'

సారథి వొప్పుకుంటే, ఎంత రెంతరు లక్ష్మినారాయణకి ఋణపడతారో ఏక రువుపెట్టాడు వెంకటరత్నంగారు. కావా లంటే తనకారు తీసుకువెళ్ళమన్నాడు. ఒక్కక్షణం ఆగి రమ్మంటే తను కూడ వొస్తానన్నాడు. అవసరంలేదని, పర్మి షన్ యిప్పిస్తే తనే వెళ్ళి వొస్తానని చెప్పాడు లక్ష్మినారాయణ.

"పర్మిషనా ? ఇవాళ మీరు ఒక్క క్లాసుకూడ తీసుకోవద్దు. ఆ ఏర్పాట్లు నేను చూస్తాను. వెళ్ళి రండి' అన్నాడాయన.

లక్ష్మినారాయణ వెళ్ళేసరికి వీధి గదిలో కూచునివున్న అంజనేయులు కని పించాడతనికి. మనిషి ముఖం బాగా పీక్కుపోయివుంది. ముఖంలో జీవకళ అనేది లేకుండాపోయింది. దిగాలుగా, భూమిపై కష్టాలన్నీ మోస్తున్నవాడిలా కూచుని వున్నాడతను.

లక్ష్మినారాయణను చూసి పలకరిం పుగా నవ్వడానికి విఫల ప్రయత్నం చేశాడు అంజనేయులు. లక్ష్మినారా యణ అతని వాలకం చూసి లోలోపల ఆశ్చర్యపడుతూనే "సారథి లోపలు న్నాడా ?' అన్నాడు.

ఔనన్నట్లు తలవూపాడు అంజనే యులు.

లక్ష్మినారాయణ లోపలికి వెళ్ళేసరికి భోజనం ముగించి వొస్తున్న సారథి ఎదు రయ్యాడు సారథి అతన్ని చూసి నవ్వుతూ "ప్రిన్సిపాల్‌గారు పంపిం చారా ?' అన్నాడు

"ఔనుగాని, మీ మిత్రుడు ఏమిటి బయట నుంచుని వున్నాడు ?' అన్నాడు లక్ష్మినారాయణ.

'నాకుమాత్రం ఏంతెలును ? కను క్కుంటాను' అంటూ సారథి అట్లాగే వీధిగదిలోకి దారితీశాడు.

లక్ష్మీనారాయణ మాలతితో కబుర్లాడుతూ లోపలే ఉండిపోయాడు.

సారధిని చూడంగానే లేచినిలబడ్డాడు ఆంజనేయులు.

అతన్ని కూచోమని 'యేమిటిలా వొచ్చారు? పనుందా?' అన్నాడు సారధి.

ఆంజనేయులు ఒక్కక్షణం మాట్లాడలేదు. ఆ తర్వాత గొంతు పెగుల్చుకొని 'మీరు నాకో సహాయం చేసిపెట్టాలి' అన్నాడు.

'చెప్పండి'

ఆంజనేయులు హఠాత్తుగా అతని చేతులు పట్టుకుని 'అన్నలాంటి వారన్న నమ్మకంతో వొచ్చాను. మీరిప్పుడు నన్ను కాపాడాలి. ఇవి చేతులు కావు' అన్నాడు.

'చెప్పండన్నాను గదటండీ!' అని 'ఈ రోజు ప్రోగ్రాం నేను చూసినట్టు కాలా?' అని అడిగాడు సారధి.

కన్నీళ్లు దాచుకోవడానికి మరో పక్కకి తిప్పుకున్నాడు ఆంజనేయులు. సారధి అతని భుజం తట్టి 'ప్రిన్సిపాల్ దగ్గిర నుంచి కబురువచ్చింది. నేను వెడతానండి. కాని, చూడండి ఆంజనేయులు గారూ మనం వ్యక్తత్వొచ్చిన వాళ్ళం. స్టూడెంట్స్‌కి బుద్ధులు నేర్పవలసిన వాళ్ళం ఆడవాళ్ళని బాధపెట్టడం, స్కాండల్సు ప్రచారం చేయడం చేయకూడనివాళ్ళం, ఇదిగుర్తుంచుకోండిచాలు' అన్నాడు.

ఆంజనేయులు తలతిప్పలేదు. ఏదో తీవ్రమైన మధన పడుతున్నవాడిలా భూమిని అతుక్కుపోయి నిల్చున్నాడు. ఒకనిముషం తర్వాత తల తిప్పకుండానే 'మీ దయ! నన్ను మీరే రక్షించాలి'. అంటూ చరాచరా బయటికి వెళ్ళిపోయాడు.

సారధి వెనక్కితిరిగేసరికి గుమ్మంలో లక్ష్మీనారాయణ కనిపించాడు. అతని ముఖంలో చెప్పరానంత ఆశ్చర్యంచూసి సారధి చిన్నగా నవ్వాడు. 'కోరిక తీరిందా బావా?' అన్నాడు నవ్వుతూనే.

'కాంప్లెక్స్! చాలా గందరగోళంగా వుంది. ఏమిటీ అద్భుతం?' అన్నాడతను,

'చెబుతాను కూచో' అని తనూ కూచున్నాడు సారధి 'దీనిని కామేశ్వరీ మంత్రం అంటారు' అన్నాడు,

'అంటే?'

సారధి చెప్పాడు. కామేశ్వరి అనే అమ్మాయి, సారధి ఎం. కాం. లో చేరిన ఏడాది యూనివర్సిటీలో తెలుగు ఎం. ఏ. చదువుతుండేది. మనిషి చాలా శాంతంగా సౌమ్యంగా వుండేది, ఆమె డాన్స్ నేర్చుకున్నదని, చాలా బాగా చేయగలదని యూనివర్సిటీలో మొట్టమొదట పసిగట్టినవాడు సారధి, ఆమె చేత మొదటి బహిరంగప్రదర్శన యిప్పించినవాడుకూడా అతనే.

ఆడపిల్ల కనిపిస్తే స్నేహంచేసుకోకుండా వొదిలిపెట్టని ఆంజనేయులు కామేశ్వరిని చూడడంతో వెర్రెత్తిపోయాడు. ఆమె సారధికి బాగా పరిచయస్తురాలని తెలియడంతో, పరిచయం చేయమని సారధి వెంటపడ్డాడు.

'అదే నా తప్పయి పోయిందిబావా! వాళ్ళిద్దరి పరిచయాన్ని చాలా దూరం తీసుకువెళ్ళాడు ఆంజనేయులు. వాళ్ళిద్దరూ పెళ్లిచేసుకోబోతున్నారని అంతా చెప్పుకున్నారు. చివరికి ఆంజనేయులు అడ్రస్‌కూడా చెప్పకుండా పరారైపోయాడు అప్పటికా అమ్మాయి నాల్గునెల్ల గర్భిణి' అని ముగించాడు సారధి.

'మైగాడ్!' నిర్ఘాంతపోయాడు లక్ష్మీనారాయణ 'అందుకా ఆ అమ్మాయి పేరు వినగానే బిగుసుకుపోయాడు పెద్దమనిషి? ఈ సంగతి ఇన్నాళ్ళు చెప్పకుండా ఎందుకు దాచావుబావా! పద వీడి అంతు చూద్దాం' అన్నాడు.

'ఏం చూస్తానంటావు?'

'స్టాఫ్‌లో దండోరావేస్తాను. మనిషి ముఖం ఎత్తుకోలేకుండా చేస్తాను' కసిగా అన్నాడు లక్ష్మీనారాయణ,

'ఇది పట్టుకుని స్టూడెంట్స్ పేట్రేగిపోతారు' అన్నాడు సారధి.

లక్ష్మీనారాయణ గతుక్కుమన్నాడు.

'అందుకని ఇక ఆ సంగతి మర్చిపో! అతని రోగం కుదిరింది. నీ కోరిక తీరింది.. బట్టలు వేసుకొస్తాను. కాలేజీకి పోదాం' అని లోపలికి వెళ్ళాడు సారధి.

రెండు నిముషాల తర్వాత రిక్షాలో సారధితోకలసి బయలుదేరిన లక్ష్మీనారాయణ 'ఇంతకీ ఆ అమ్మాయి ఊర్నించి వచ్చిందా బావా? ఆ అమాయకురాల్ని చూడాలని వుంది' అన్నాడు.

'ఆ అదృష్టం లేదుబావా! ఆమె యేనాడో ఆత్మహత్యచేసుకుంది' అన్నాడు సారధి భారంగా.

